క్లుప్తంగా

హామీలను నెరవేర్చాలి

నందిపేట్ (ఆర్మూర్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ ఎంఎల్, ప్రజాపంథా నాయకులు గంగాధర్ డిమాండ్ చేశారు. ఈమేరకు నందిపేటలో మంగళవారం ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ గురువారం హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు రాజలింగం, అనంతరావు, జువ్వన్న, దేవన్న తదితరులు పాల్గొన్నారు

తీర్పుపై పునఃసమీక్షించాలి

ఆర్మూర్‌టౌన్: ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ వర్గకరణపై ఇచ్చిన తీర్పుపై పునఃసమీపక్షించాలని బీఎస్పీ, మాల మహానాడు నాయకులు అన్నారు. ఆర్మూర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. సుప్రీం తీర్పుకు నిరసనగా బుధవారం తలపెట్టిన భారత్‌బంద్‌కు వ్యాపార, వాణిజ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేసి సహకరించాలని కోరారు. మచ్చర్ల ప్రభాకర్, కొమన్‌పల్లి రాజన్న,మూగ ప్రభాకర్, నాగ్‌సెన్, గంగన్న, మోహన్, రవి తదితరులు పాల్గొన్నారు.

బోధన్: ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు ఇవ్వడంపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ), జాతీయ బహుజన సంఘాలు బుధవారం భారత్‌బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈక్రమంలో బోధన్ డివిజన్ బంద్ సహకరించి విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి మంగళవారం కోరారు.

పోతంగల్ బంద్ విజయవంతం



రుద్రూర్: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మంగళవారం పోతంగల్‌లో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. హిందూ సంఘాల పిలుపు మేరకు వ్యాపార, వాణిజ్య సంస్థలు, హోటళ్లు, దుకాణాలు, విద్యాసంస్థలను మూసివేశారు.

అప్రమత్తంగా ఉండాలి

బాల్కొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని బాల్కొండ ఎంపీవో గంగామోహన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎంపీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ గురించి చర్చించారు.

నూతన కార్యవర్గాల ఎన్నిక

బాల్కొండ: ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళశారం ఎస్టీటీయూ సంఘం బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల నూతన కార్యవర్గాలను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. బాల్కొండ అధ్యక్షుడిగా రాజేష్, ప్రధాన కార్యదర్శిగా రవి, మహిళ అధ్యక్షురాలిగా రాజ్యలక్ష్మి, ముప్కాల్ అధ్యక్షుడిగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా విశాల్, మహిళ అధ్యక్షురాలిగా అనూష ఎన్నికయ్యారు. మెండోరా అధ్యక్షుడిగా ఓహన్, ప్రధాన కార్యదర్శిగా రఘు, ఉపాధ్యక్షుడిగా రాజేందర్, మహిళ అధ్యక్షురాలిగా ఉషరాణి, ఉపాధ్యక్షురాలిగా సునీత ఎన్నికయ్యారు.

బీడీ కార్మికుల నిరసన



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లోగల సీజే పటేల్ బీడీ కంపెనీ ఎదుట బీడీ కార్మికులు మంగళవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సంఘ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న మాట్లాడుతూ.. కార్మికులకు సరిపడ తునికాకు, దారంను యాజమాన్యమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 26రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. అనంతరం కంపెనీ ప్రతినిధులకు వినతి పత్రం అందజేశారు.

పీహెచ్‌సీల తనిఖీ

కమ్మర్‌పల్లి: మండలంలోని కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపీడీఓ రాజశ్రీనివాస్ మంగళవారం తనిఖీ చేశారు. డెంగీ బాధితుల జాబితాను పరిశీలించారు. ఎంపీవో సదాశివ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ రైతుల పక్షపాతి



ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని, రుణమాఫీ అర్హులైన రైతులందరికీ అందుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. ఆర్మూర్‌లోని ప్రెస్‌భవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రుణమాఫీ విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రైతులకు ఇబ్బందులు ఉండవన్నారు. నాయకులు చిన్నారెడ్డి, విట్ట జీవన్, చిట్టి మధు, జీవన్‌రెడ్డి, భూపేందర్ పాల్గొన్నారు.

సమస్యల మధ్య చదివేదెట్లా?

- బాల్కొండ మైనారిటీ గురుకులంలో కనీస సౌకర్యాలు కరువు
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు



శిథిలావస్థలో ఉన్న మూత్ర శాలలు



బాల్కొండలోని మైనారిటీ గురుకుల పాఠశాల భవనం

బాల్కొండ: మండల కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయి. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2017–18 విద్యా సంవత్సరంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలను కలిపి మైనారిటీ గురుకులంగా మార్చి 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ప్రారంభించారు. ప్రస్తుతం కళాశాలను కూడ నిర్వహిస్తున్నారు. సుమారు 260 మంది విద్యార్థినులు చదువుతున్నారు. కానీ సౌకర్యాలను మాత్రం కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

మూత్రశాలలు, మరుగుదొడ్లకు క్యూ..

పాఠశాలలో ప్రధానంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిపడ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో నిర్మించిన 14 మూత్రశాలలు, మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయి. దీంతో విద్యార్థులు ఉదయం 3 గంటలకే నిద్ర లేచి కాల కృత్యాలు తీర్చుకొనుటకు, స్నానం చేయుటకు క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఉంది. అలాగే సరిపడ వసతి గదులు లేకపోవడంతో తరగతి గదుల నిర్వహణతో పాటు వసతి గదులు ఇక్కడే నిర్వహిస్తున్నారు. పాఠశాలలో 400 సీట్లు ఉన్నప్పటికి 260 మంది విద్యార్థులు మాత్రమే చదువుతున్నారు. సౌకర్యాలు సరిగా లేకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు. నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణం కోసం గత ఏడాది పనులు ప్రారంభించినా, పునాది స్థాయిలోనే నిలచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గురుకులంలో కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు కోరుతున్నారు.

అవస్థలు పడుతున్నాం..



పాఠశాలలో సరైన వసతులు లేకపోవడంతో నిత్యం అనేక అవస్థలు పడుతున్నాం. ఉదయం 3 గంటలకు నిద్ర లేచి బాత్ రూంల వద్ద లైన్ పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

– యాస్మిన్, విద్యార్థిని

నూతన భవనం నిర్మించాలి..



పాఠశాలలో వసతి గదులు సరిపడ లేకపోవడంతో తరగతి గదుల్లోనే పడుకుంటున్నాం. కానీ పడుకోవడానికి కూడ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వెంటనే పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి.

– ముస్కాన్, విద్యార్థిని

రుణమాఫీ కోసం రైతువేదికల వద్దకు రైతులు



రెంజల్‌లో అధికారులతో మాట్లాడుతున్న రైతులు



వేల్పూర్‌లో..

రెంజల్(బోధన్): పంట రుణమాఫీ వర్తించని రైతుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నట్లు తెలుసుకున్న రైతులు మంగళవారం రెంజల్‌లోని రైతు వేదికకు తరలివచ్చారు. సంబంధిత ధ్రువపత్రాలను అధికారులకు అందించారు. మొదటిరోజు 88 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని ఏవో లక్ష్మీకాంత్‌రెడ్డి వివరించారు.

వేల్పూర్: మండలంలోని ఆయా గ్రామాల రైతులు రుణమాఫీ కోసం రైతు వేదికకు తరలివచ్చి, ఏవో నర్సయ్యకు వివరాలు తెలిపి, దరఖాస్తులు అందజేశారు. ఏవో పంట రుణం పరిస్థితిని ఆన్‌లైన్‌లో తనిఖీ చేసి రైతులకు చూపించారు.

వర్ని: రుణమాఫీ కానీ రైతులు దరఖాస్తు ఫారం నింపి వ్యవసాయశాఖ కార్యాలయంలో అందించాలని వర్ని ఏవో నగేష్‌రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తుతోపాటు సంబంధిత ధ్రువపత్రాలను దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆర్మూర్‌లో భారీ వర్షం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులపై నీరు నిలిచిఉండటంతో చిరువ్యాపారులు, పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



ఆర్మూర్‌లో నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

ఆర్మూర్‌టౌన్/ఎడపల్లి/కమ్మర్‌పల్లి/మాక్లూర్: ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల్లో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో రాజీవ్‌గాంధీ విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశానికీ చేసిన సేవలను కొనియాడారు. ఆయా మండలాల నేతలు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

వాహనదారులకు హెల్మెట్ శ్రీరామ రక్ష



బోధన్‌లో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్



రెంజల్‌లో..



అమ్దాపూర్‌లో..

రెంజల్(బోధన్)/బోధన్‌టౌన్(బోధన్)/బోధన్‌రూరల్: ద్విచక్ర వాహనదారుల ప్రాణాలకు హెల్మెట్ శ్రీరామరక్ష అని పోలీసులు అన్నారు. ఈమేరకు రెంజల్, బోధన్ పట్టణం, మండలాల్లో మంగళవారం పోలీసులు, ట్రాఫిక్ సిబ్బంది వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్, సీటు బెల్ట్, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, బోధన్ రూరల్ సీఐ నరేష్, రెంజల్ ఎస్సై సాయన్న, బోధన్ రూరల్ ఏఎస్సై రవీందర్, హెడ్ కానిస్టేబుల్ రాములు, కానిస్టేబుల్ నరేష్, హోంగార్డు విఠల్ పాల్గొన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి



ఆర్మూర్‌లో ఏవో హరికృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు



కల్దుర్కిలో ఆందోళన చేస్తున్న రైతులు

పెర్కిట్(ఆర్మూర్)/బోధన్‌రూరల్/వర్ని: ప్రభుత్వం అర్హులైన రైతులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని అన్నదాతలు, తెలంగాణ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పలు మండలాల్లో వారు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆర్మూర్‌లో రైతు సంఘం నాయకులు ధర్నా నిర్వహించి, ఏవో హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో పలువురు రైతులు ధర్నా నిర్వహించారు. మోస్రాలోని కెనరా బ్యాంక్ ఎదుట రుణమాఫీ పొందని రైతులు ధర్నా నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు రైతులను సముదాయించడంతో ఆందోళన విరమించారు.



మోస్రా బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

దుండగులను కఠినంగా శిక్షించాలి



కమ్మర్‌పల్లిలో నిందితుల దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బోధన్/కమ్మర్‌పల్లి: కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచారం ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క డిమాండ్ చేశారు. ఈమేరకు కమ్మర్‌పల్లిలో మంగళవారం సంఘం ఆధ్వర్యంలో దుండగుల దిష్టిబొమ్మను దహనం చేశారు. అలాగే బోధన్‌లోని తట్టికోట ప్రభుత్వ పాఠశాలలో, మధుమలాంఛ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు కొవ్వొత్తులతో మృతిచెందిన వైద్యురాలికి నివాళులు అర్పించారు.



బోధన్‌లో కొవ్వొత్తులతో విద్యార్థుల నివాళి

అర్హులందరికీ రుణమాఫీ అందించాలి



బాల్కొండలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు



కమ్మర్‌పల్లిలో..



వేల్పూర్‌లో..

బోధన్/బాల్కొండ/కమ్మర్‌పల్లి/భీమ్‌గల్/వేల్పూర్: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం పలు మండలాల్లో వారు సమావేశాలు నిర్వహించి, మాట్లాడారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే నియోజక వర్గ స్థాయి కాంగ్రెస్ నాయకుల ఇళ్లను రైతులతో కలిసి ముట్టడిస్తామని బీఆర్ఎస్ బాల్కొండ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి హెచ్చరించారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటని ముప్కాల్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ అన్నారు. రుణమాఫీ పొందని రైతులు ఈనెల 17న చేసిన రైతు దీక్షను దొంగ దీక్షగా కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌కుమార్ అభివర్ణించడం శోచనీయమని వేల్పూర్ మండల బీఆర్ఎస్ నాయకులు నాగధర్‌రెడ్డి, రేగుల్లరాములు విమర్శించారు. అలాగే భీమ్‌గల్‌లో మండలాధ్యక్షుడు నర్సయ్య మాట్లాడారు. రుణమాఫీ అమలు ప్రక్రియలో చోటుచేసుకున్న సాంకేతిక, ఇతర తప్పులను త్వరితగతిన సరిద్దాలని తెలంగాణ జేఏసీ బోధన్ కన్వీనర్ గోపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	స్త్రీట్-2(హిందీ) - 12.45, 4.00, 7.15 అయ్ (తెలుగు) -10.30
స్కీన్-2 -	మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.00, 12.25, 03.50, 7.15, 10.40
స్కీన్-3 -	తంగలాన్ (తెలుగు) - 11.10, 5.45, 9.05 స్త్రీట్-2(హిందీ) - 2.30
స్క్రీన్-4 -	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 09.10, 12.35, 4.00, 7.25, 10.50

నిజామాబాద్ నగరంలో..

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 10.25, 4.30, 10.35 మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 1.30, 7.35
స్క్రీన్-2	స్త్రీ-2 (హిందీ)- 10.30 తంగలాన్ (తెలుగు) - 1.30, 7.35 ఆయ్ (తెలుగు) - 4.35, 10.35
స్క్రీన్-3	మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 10.20, 10.40 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 1.25, 7.30 స్త్రీ-2 (హిందీ) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డబుల్ ఇస్మార్ట్ (తెలుగు)- 9.00, 7.05 మిస్టర్ బచ్చన్ (తెలుగు)- 12.25, 10.30 స్త్రీ-2 (హిందీ) - 3.50
స్క్రీన్-2	మిస్టర్ బచ్చన్ (తెలుగు) - 9.10, 7.15 డబుల్ ఇస్మార్ట్ (తెలుగు) - 12.35, 10.40 కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 4.00
స్క్రీన్-3	స్త్రీ-2 (హిందీ) - 9.50, 1.05, 10.40 ఖేల్ ఖేల్‌మే.. (హిందీ) - 4.20 తంగలాన్ (తెలుగు) - 7.20
స్క్రీన్ -4	తంగలాన్ (తెలుగు)- 9.30, 12.50, 4.10 ఆయ్ (తెలుగు)- 7.30 వేద (హిందీ)- 10.35
దేవి	కమిటీ కుర్రోళ్ళు - 11.15, 2.15 ఆయ్ (తెలుగు) - 6.15, 9.15
నటరాజ్	స్త్రీ-2 (హిందీ)
విజయ్	మిస్టర్ బచ్చన్ (తెలుగు)
లలితామహల్	డబుల్‌ఇస్మార్ట్ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	110
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,000	వెండి (కిలో)	88,700
22 క్యారెట్స్	68,265		

– నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

మండల క్రీడలపై సమావేశం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లో నిర్వహించనున్న మండల క్రీడలపై మంగళవారం ఎంఈవో రాజ గంగారాం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఏర్పాట్ల గురించి ఆలూర్ హెచ్‌ఎంలు నరేందర్, కుంట శ్రీనివాస్ రెడ్డి, పీడీలతో చర్చించారు.

ముత్యం సంతాప సభ

నందిపేట్/భీమ్‌గల్/బోధన్: నందిపేట్, భీమ్‌గల్‌లో బోధన్‌లో మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అభ్యుదయ వాది ముత్యం సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పాఠాలను శ్రద్ధగా వినాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆర్మూర్ అధ్యక్షుడు పోల్కం వేణు ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా చార్టెడ్ అకౌంట్ ఇరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠాలను శ్రద్ధగా విని, విషయాలను పాటించాలన్నారు.

ఎస్సీ హాస్టల్ తనిఖీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని మంగళవారం ఏఎస్‌డబ్ల్యూ రాజగంగారాం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

రాణంపల్లిలో వైద్య శిబిరం

రుద్రూర్: మండలంలోని రాణంపల్లి గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రుద్రూర్, ధాత్రిశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర, దంత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు.

ఎస్సైకి సన్మానం

బోధన్‌రూరల్: బోధన్ రూరల్ నూతన ఎస్సై రాజశేఖర్‌ను మంగళవారం టీజీవీపీ నాయకులు సన్మానించారు. నాగేష్, నిఖిల్, శివ, వీరేష్ ఉన్నారు.

నవీపేట: నవీపేట నూతన ఎస్సై వినయ్‌కుమార్‌ను వికలాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు సన్మానించారు.గంగాధర్,చింటు,యాదగిరి ఉన్నారు.

పాఠశాలను విభజన చేయాలి

బోధన్: సాలూర మండలంలోని హున్సా మండల పరిషత్ పాఠశాలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వేర్వేరుగా విభజన చేసి, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం నిజామాబాద్‌లో డీఈవో దుర్గా ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు.

పరిసరాల శుభ్రతపై అవగాహన

వర్ని/మాక్లూర్/రెంజల్(బోధన్): వర్ని మండలం వడ్డేపల్లి గ్రామంలో అధికారులు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మాక్లూర్ మండలంలోని సట్లాపూర్ తండాలో కల్లెడి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించి, విష జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రెంజల్ మండలంలోని వీరన్నగుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు.

లింగ సమానత్వంపై..

వేల్పూర్: మండలంలోని పడగల్ హైస్కూలులో మంగళవారం ఆర్మూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లింగ సమానత్వం మహిళల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్లబ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

బాల్కొండ: ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామంలో పలువురికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. బర్కుం నరేశ్, నవీన్, సత్యనారయణ, గంగాధర్ ఉన్నారు.

ఆర్థికసాయం..

బాల్కొండ: మెండోరా మండలం వెల్కటూర్ గ్రామానికి చెందిన భాగ్య లక్ష్మి కూతురు వివాహం కోసం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం ప్రకటించారు. పార్టీ నాయకులు మంగళవారం కుటుంబ సభ్యులకు నగదును అందజేశారు.

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

ఎడపల్లి(బోధన్): మండలంలోని మంగళ్‌పాడ్‌లో మంగళవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

చలో ఆర్మూర్‌ను విజయవంతం చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): రైతులకు రుణమాఫీ, రైతు భరోసా కోసం ఈనెల 24 ఆర్మూర్‌లో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని రైతు ఐక్య కార్యచరణ కమిటి సభ్యులు మంగళవారం పిలుపునిచ్చారు. సమావేశానికి ఆర్మూర్ డివిజన్‌లోని రైతులు కుటుంబానికి ఇద్దరు చొప్పున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

అర్హులైన రైతులందరికీ రుణమాఫీ

మాక్లూర్: మరో నెల రోజుల్లో అర్హులైన రైతులందరికి రుణమాఫీ వస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రవిప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల కొందరు రైతులకు రుణమాఫీ వర్తించలేదన్నారు. లోపాలను పూర్తిచేసి మిగితా రైతులకు వర్తింపజేస్తారన్నారు. నాయకులు జైల్‌సింగ్, చిన్నరాజేశ్వర్, దేవానంద్, శ్రీనివాస్, ఖలీల్‌పాషా ఉన్నారు.

కుంగ్‌ఫూలో ప్రతిభ



ఎడపల్లి(బోధన్): హైదరాబాద్‌లో ఇటీవల షాట్‌కాన్ అకాడమీలో కుంగ్‌ఫూ పోటీలు నిర్వహించారు. పోటీలో మండలంలోని మంగళ్‌పాడ్ గ్రామానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు వచ్చినట్లు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

నవీపేట: మండలంలోని నాళేశ్వర్‌లోగల రాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి మంగళవారం తూము సాయిలు రూ. 1,11,111లను వీడీసీ ప్రతినిధులకు అందజేశారు. ఆలయానికి తన వంతు సేవ చేయడం ఆనందంగా ఉందని సాయిలు పేర్కొన్నారు.

'యువత సాధికారత'

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ బోధన్ సేవా ఆధ్వర్యంలో 'యువత సాధికారత' కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు బాలగంగాధర్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు టెక్నికల్ స్కిల్స్‌పై దృష్టిసారించాలని సూచించారు.